తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
22 జనవరి 2025
పేజీలు : 08
Follow :




## ప్రభుత్వ దవఖానాకు బీటలు

- బండలు కుంగిపోయి ప్రమాదకరంగా మారిన నంది వనపర్తి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం
- ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలీక అటు సిబ్బంది, ప్రజలు భయాందోళనకు గురవుతున్న వైనం
- కాంట్రాక్టర్ నాణ్యతా లోపమా అధికారుల నిర్లక్ష్యమా

**యాచారం, జనవరి 21(జనం సాక్షి) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుబంధంగా గ్రామాల్లో ఉండే ఈ ఉప కేంద్రాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో పూర్తిస్థాయి వైద్య సేవలందించే విధంగా తీర్చిదిద్దుతారనే సమాచారం ప్రజలకు సంతోషాన్ని కలిగిస్తున్నది కానీ ప్రాథమిక ఉపఆరోగ్య కేంద్రాలు నేడు దీన పరిస్థితిలో ఉంది. యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రం శిథిలావస్థకు చేరింది. ఈ ఉప కేంద్రంలోనీ రోగులు రావాలంటే జంకుతున్నారు. ఆసుపత్రి అడుగుభాగంలో పూర్తిస్థాయిలో కృంగిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిర్మించి సంవత్సరాలు గడవకముందుకే బీటల్ వారి అడుగుభాగాన పూర్తిస్థాయిన కృంగిపోయింది. కాంట్రాక్ట ర్ నాణ్యత లోపమా, అధికారుల నిర్లక్ష్యమా అర్థం కాని పరిస్థితి. కృంగిపోయి ఉండడంతో దాంట్లో పాములు, ఎలుకలు, ఇతర కీటకాలకు ఆవాసాలుగా మారింది. ఆరోగ్య ఉప కేంద్రానికి గర్భిణీ స్త్రీలు,రోజువారి రోగులు వస్తూపోతుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగు తుందో తెలీక అటు సిబ్బంది, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గర్భిణీ స్త్రీలు ఎప్పుడు ఏం జరుగు తుందోనని భయాందోళనకు గురవుతూ, తప్పని పరిస్థితుల్లో వెళ్తున్నారు. అలాగే వాటర్ సదుపాయం లేక కూడా ఇబ్బంది నెలకొల్పింది. కొన్నేళ్లుగా మరమ్మతులు చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకుండా పోయింది. ఆస్పత్రిని చూసి అక్కడికి వచ్చే రోగులు సైతం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరారు.






తహసీల్దార్ సాక్షిగా...


## శిఖం భూమికి రెక్కలు

*యదేచ్ఛగా శిఖం భూమి నాలా కన్వర్షన్..!*

- చెరువులను మింగేస్తు..దఅంతా మార్చేశారు...!
- అధికారుల చేతివాటంతో రికార్డుల్లో అంతామాయ
- సాక్షాత్తు తహశీల్దార్ కార్యాలయన్నీ అనుకొనే శిఖం భూమి

ప్రభుత్వ శిఖం భూమి అని రెవెన్యూ అధికారులు ఓవైపు కుండబద్దలు కొట్టినట్టు చెప్పుకుంటూనే మరోవైపు సాక్షాత్తు రెవెన్యూ తాహాశిల్దార్ కార్యాలయాన్ని ఆనుకొని ఉన్న ఎర్రం చెరువు ప్రభుత్వ భూమి కొందరు వ్యక్తులకు నిబంధనలకు విరుద్ధంగా నాలా కన్వర్షన్ చేసిన విషయం రికార్డుతో సహా వెలుగులోకి వచ్చింది ఈ విషయంపై మండల తాహాశిల్దారు ను వివరణ కోరగా పొరపాటున జరిగి ఉండొచ్చని చెప్పడం కోసం మెరుపు..

8




### రోడ్డు ప్రమాదాల నివారణకు
## అందరం కృషి చేద్దాం

ట్రాఫిక్ పార్కింగ్ సమస్యపై చర్యలు : వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి



8

### సమ సమాజానికి కావలసిన
## మానవ వనరులుగా విద్యార్థులు ఎదగాలి



- బలమే జీవనం... బలహీనతే మరణం.. ఎదుర్కొనే ధైర్యాన్ని పెంచుకోవాలి
- మోటివేషనల్ స్పీకర్ తూనీ హనుమంత్ రెడ్డి

8

### ప్రభుత్వ పథకాలను ప్రజలు
## సద్వినియోగం చేసుకోవాలి

*మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి*




**తుర్కయంజాల్ జనవరి 21 (జనం సాక్షి) :** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ ఫంక్షన్ హాల్లో వార్డు సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలోని ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, రేషన్ కార్డులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఎవరైనా జాబితాలో లేనివారు ఉంటే కొత్త దరఖాస్తులను అన్ని వార్డు సభలో సంబందిత అధికారులకు సమర్పించాలని తెలిపారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ఈ పథకాలు సద్వినియోగం చేసుకోవడం చక్కని ఆవకాశమని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం పరుచుకోవడం ద్వారా సామాజికంగా ఆర్థిక ప్రగతిని సాధించవచ్చని అన్నారు.నేడు ఇంజాపూర్, కమ్మగూడ, తుర్కయంజాల్ లో వార్డు సభలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అమరేందర్ రెడ్డి,కార్యాలయ అధికారులు, కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, నాయకులు వంగేటి గోపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పుర ప్రజలు పాల్గొన్నారు.

# జనంసాక్షి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన న్యాయమూర్తి సీతల్

- ప్రజలు ప్రభుత్వాల మధ్య వారధిగా పత్రికలు
- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చేపట్టే కార్యక్రమంలో పై విస్తృత ప్రచారం చేయాలి



**చౌడాపూర్, మండలం జనవరి 21 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా జనం సాక్షి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను వికారాబాద్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ. న్యాయమూర్తి డి.బి. శీతల్ మంగళవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి జర్నలిస్టులకు కొన్ని సూచనలు చేశారు. వికారాబాద్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై మీడియా విస్తృత ప్రచారం చేయాలని న్యాయమూర్తి శీతల్ సూచించారు. జిల్లా న్యాయ అధికార సేవా సంస్థ అనేక కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. చట్టాలపై అవగాహన కల్పించడానికి జిల్లా న్యాయ అధికార సేవ సంస్థ అనేక కార్యక్రమాలను చేపడుతుంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్. బాల్య వివాహాలు.ర్యాగింగ్. కార్మిక చట్టాలపై విద్యాసంస్థల్లో ముఖ్యమైన ప్రాంతాల్లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అవగాహన సదస్సులను నిర్వహిస్తుంది. ఈ సంస్థ సెక్రటరీ న్యాయమూర్తి డిబి శీతల్ పాల్గొని చట్టాలపై ప్రజలకు బాల బాలికలకు కనువిప్పు కలిగే విధంగా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామచందర్. వెంకటేష్.వికారాబాద్ జిల్లా బ్యూరో సర్పంలు స్టాఫ్ రిపోర్టర్ పరిగి అశోక్ చౌడాపూర్ మండల రిపోర్టర్ భాస్కర్ మోమిన్ పేట రిపోర్టర్ ఇనాయత్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ

**శామీర్ పేట (జనంసాక్షి ) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న దానం నిర్వహించా రు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం తరఫున గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్న దానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

# డిపార్ట్మెంట్‌ల కమిషనర్‌లను కలిసిన టీజీవో అధికారులు



**హైదరాబాద్ సిటీ, జనవరి 21(జనంసాక్షి):** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా శాఖ నాయకులు ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ కమిషనర్ సురేందర్ మోహన్ ను, సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చవాన్ లను కలిసి టీజీవో డైరీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎం ఏ ఖాదర్, వైస్ ప్రెసిడెంట్ ఎస్ నిరంజన్ రెడ్డి, ట్రెజరర్ రమణ, ఆర్గనైజర్ సెక్రెటరీ గౌస్,ఆఫీసు సెక్రెటరీ గోపాల కృష్ణ పాల్గొన్నారు.


# అభివృద్ధి పథంలో పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ



**అబ్దుల్లాపూర్మెట్, (జనం సాక్షి):** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 10, 11వ వార్డుల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరగడం పట్ల ప్రజలలో హర్షం వ్యక్తమవుతోంది. సోమవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి హాజరయ్యారు. మున్సిపల్ చైర్ పర్సన్ పందుగుల జయశ్రీ రాజు సమక్షంలో గ్రంథాలయం, సీసీ కెమెరా, కమ్యూనిటీ హాల్ ప్రారంభ కార్యక్రమాలు జరిగాయి.

ఈ కార్యక్రమంలో క్యాలెండర్ ఆవిష్కరణ కూడా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జయపాల్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ రెడ్డి,మున్సిపల్ కమీషనర్ ఎస్ రవీందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్స్ అనుష రెడ్డి, దీపిక రెడ్డి, గ్యారల శ్రీనివాస్ గౌడ్, మోతె మనెమ్మ, వద్దెపల్లి విద్య విజయేందర్, బొర్ర అనురాధ, పసుల రాజేందర్, చల్లూరి మురళీధర్ రెడ్డి, దేవిడి గీత, జోర్క గీత, ఒరుగంటి సుజాత, చెవుల హరి శంకర్, సిద్దెంకి కృష్ణా రెడ్డి, కందాడ అనుపమ, కో ఆప్షన్ సభ్యులు చర్లపల్లి శంకరయ్య గౌడ్, సయ్యద్ హజీరా బేగమ్, నాయకులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి పనులు ప్రజల అవసరాలకు అనుగుణంగా జరగడం పట్ల నాయకులు ప్రశంసలు అందుకున్నారు.ఈ కార్యక్రమం ప్రజలతో మున్సిపల్ అధికారులు కలిసికట్టుగా పనిచేసే దిశగా చైతన్యాన్ని కలిగించినట్లు తెలిపింది.

# రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి : ఏవో బి.పూజ



**కొడంగల్, జనవరి 21 (జనం సాక్షి):** కొత్తగా పాస్ పుస్తకాలు తేదీ 01 జనవరి 2025 వరకు ఆన్లైన్ లో డిఎస్ అయినా రైతులు ఒక్కసారి కూడా రైతు భరోసాకు ధరఖాస్తు చేసుకోని రైతులు ఎవరైనా ఉంటే వెంటనే రైతు భరోసా పథకానికి ధరఖాస్తు చేసుకోవాలి ఏవో బి.పూజ కోరారు.కావలసిన దాక్యుమెంట్స్, భూమి పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ సేవింగ్ ఖాతా ఇంతకు ముందు రైతు భరోసా వచ్చి ఉన్న రైతులు మళ్ళీ ధరఖాస్తు ఇవ్వాల్సిన అవసరం లేదు తెలిపారు.

# ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలి

**రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, పిలుపు**



**శంషాబాద్, జనవరి 21 (జనంసాక్షి ) :** రంగారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ సమితి ఆధ్వర్యంలో శంషాబాద్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పవన్ చౌహాన్, సామిడి వంశీ వర్ధన్ రెడ్డి ల ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ కౌన్సిల్ సమావేశంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, జిల్లా నిర్మాణ బాధ్యులు పాను గంటి పర్వతాలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మణికంఠ, లక్ష్మణ్ మాట్లాడుతూ, నేటి పాలకవర్గాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులకు సవితి తల్లి ప్రేమను చూపుతున్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని తెచ్చి విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. కరోనా కాలంలో విద్యారంగంపై చర్చలను కూడా విపక్షాల అవకాశాన్ని నిరాకరించారు. నూతన విద్యా విధానం ఆర్ఎస్ఎస్ విధానాలుగా మారాయన్నారు. తెలంగాణ విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి కేటాయించాల్సిన విద్యాసంస్థలను మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై ఫిబ్రవరి 9, 10 తేదీల్లో జరగనున్న జాతీయ కౌన్సిల్ సమావేశంలో చర్చించను న్నారు. సమావేశంలో విద్యా, సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై ప్రత్యేకమైన చర్చ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు అన్వర్, జిల్లా నాయకులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, చింత వెంకటేష్, ఆకాష్, తేజ, శ్రావణీ, బన్నీ, మణికంఠ, ఉపేందర్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మనస్థాపం చెంది వ్యక్తి ఆత్మహత్య



**అబ్దుల్లాపూర్మెట్, (జనం సాక్షి):** అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ సంఘటన చోటుచేసుకుంది. తారామతిపేట గ్రామానికి చెందిన చేగూరి బాలయ్య (56) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల ప్రకారం, గత కొంతకాలంగా ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సోమవారం రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో బాలయ్య ఇంటి నుండి బయటకు వెళ్లాడు. అయితే, రాత్రంతా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. మరుసటి రోజు ఉదయం చుట్టుపక్కల వెతికిన తరువాత, తారామతిపేట గ్రామ శివారులోని సర్వే నెంబర్లు 216, 217 వద్ద ఉన్న చెట్టుకు త్రాడు సాయంతో ఉరి వేసుకొని మృతిచెందినట్లు గుర్తించారు.ఈ ఘటనపై మృతుడి కుమారుడు చేగూరి శివ ఫిర్యాదు మేరకు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# లబ్ధిదారులకు న్యాయం చేస్తాం : ఎంపీడీఓ గ్యామ



**కీసర, జనవరి 21(జనం సాక్షి):** మంగళవారం ఉదయం 10 గంటలకు కీసర మండలం భోగారం గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పథకాల అమలు కొరకు వార్డు సభ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో అర్హులైన లబ్ధిదారుల ముసాయిదా జాబితా గ్రామ సభలో ప్రజలకు చదివి వినిపించబడినది అని తెలిపిన కీసర ఎంపీడీఓ గ్యామా. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ సాంబ శివ రావు, ఎంపీడీఓ గ్యామా, మండల వ్యవసాయ అధికారి మాధవీలత, ఎస్సై వెంకటేష్ , అర్ ఐ రమేష్ , టీపి జైపాల్, పంచాయతీ కార్యదర్శి గంగన్న , గ్రామ ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ 5వ డివిజన్లో ప్రజాపాలన సమావేశం

- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి
- కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



**బోడుప్పల్ :** తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ ఐబిసిటి కమ్యూనిటీ హాల్లో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన వార్డు సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ మున్సిపల్ అధికారులు పాల్గొని అర్హులైన వారి నుండి రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు కోసం మున్సిపల్ కార్యాలయంలో గాని, మీసేవ కేంద్రంలో గాని దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విశ్వగుప్త ,సింగిరెడ్డి రాజు రెడ్డి, పబ్బు సత్యనారాయణ పూర్ణిమ, డివిజన్ నాయకులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## 25న నగరంలో లవ్‌మై ఇండియన్ డాగ్ షో

**ఖైరతాబాద్, జనవరి 21 (జనంసాక్షి) :** నగరంలోని మొట్ట మొదటి, పురాతన జంతు సంక్షేమ సంస్థలలో ఒకటైన బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ పెంపుడు జంతువుల సంరక్షణ, పోషణలో అగ్రగామి మార్స్ పెట్ కేర్ 'లవ్ మై ఇండియన్ డాగ్ షో' డాగ్ షో మూడో ఎడిషన్‌ను ఈనెల 25న దో మలగూడలోని చైతన్య విద్యాలయంలో నిర్వహించ బడుతుందని మార్స్ పెట్ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ సలిల్ మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఈ కార్యక్రమానికి బూ క్రాస్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు, ఛైర్‌పర్సన్ అమల అక్కినేని, తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పెంపుడు కుక్కల యజమానులకు వారి స్వదేశీ కుక్కల ప్రత్యేకమైన కథలు, సాహసాలను పంచుకోవడానికి ఒక వేదికను అందిస్తుందని తెలిపారు.

## బి.సి.సంక్షేమ సంఘం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యదర్శిగా దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్





నాచారం(జనంసాక్షి): జాతీయ బి.సి.సంక్షేమ సంఘం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యదర్శిగా హెచ్. బి. కాలనీకు చెందిన దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ బి.సి. సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చేతులమీదుగా సోమవారం నియామక ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ బి.సి. కులాల అభ్యున్నతికి పోరాడుతానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన బి.సి. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, గొర్రెల, మేకల పెంపకం దారుల రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము అశోక్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మధు యాదవ్, సత్యనారాయణ యాదవ్, రాజేష్ పాల్గొన్నారు.

## ఆందోళన అవసరం లేదు అందరికీ లబ్ధి చేకూరుతుంది

- ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21 (జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందకూడదని నిరంతరాయంగా జరిగే ఈ ప్రక్రియ ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూరు, సోలిపేట గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లభి జరుగుతుందని స్పష్టం చేశారు.అర్హత గల లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం చేపట్టిన ఈ గ్రామసభలలో అర్హత గల వారిని గుర్తించాలని, ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్,ప్రత్యేక అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్

తాండూరు జనవరి 21(జనంసాక్షి)మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో తాండూర్ మున్సిపాలిటీలో కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ,మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం ఏర్పాటు చేసి సిఐటియు అనుబంధంగా ఇప్పటినుండి కొనసాగుతామని తీర్మానించారు. తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఎన్ఎంఆర్, ఫిక్స్ డే పే తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో చట్టబద్ధ రాజ్యాంగ పదవులలో ఉన్నవాళ్లు మున్సిపల్ కార్మికుల సేవల గురించి గొప్పలు మాటాడుతున్నారు. కానీ మున్సిపల్ కార్మికుల జీవితాల గురించి మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు .మానవ మల మూత్రాలను సైతం తొలగించి పట్టణాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు వేతనాల పెంపు ఉద్యోగ భద్రత గురించి మాత్రం ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. రెండవ పిఆర్.సిలో కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు .కార్మికుల ఆర్థిక సామాజిక గౌరవాన్ని పెంచే విధంగా ఉద్యోగ భద్రత కల్పించి ,కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు .ఇచ్చే వేతనాలు కూడానెల నెల అందేవిధంగా చూడాలని డిమాండ్ చేశారు. వేతనాలు సక్రమ ంగా అందక ఉద్యోగ భద్రత లేక అనారోగ్యాలతో కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుందని అన్నారు. అత్యున్నత న్యాయస్థానాలు సైతం సమాన పనికి సమాన పనికి వేతనం ఇవ్వాలని చెప్పిన, ప్రభుత్వాలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. ఎనిమిది గంటల పనిదినాలు అమలు కాక పోవడం వల్ల కార్మికులు అనారోగ్యాల పాలావుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని, రెండవ పిఆర్ సిలో కనీస వేతనం 26,000గా నిర్ణయించాలని, పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్య లను పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్‌లు వెంటనే ఇవ్వాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు తాండూర్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.గౌరవ అధ్యక్షుడు కే రాములు,అధ్యక్షులు కే శ్రీనివాస్ (సిఐటియు) ఉపా ధ్యక్షులు బి శ్రీనివాస్, ఎన్. వెంకటప్ప, డి లక్ష్మణ్,ఎం వెంకటప్ప,సహకార్యదర్శిలు పి ప్రకాష్ ,ఎం బలరాం, కోశాధికారి జె నరేష్, ప్రధాన కార్యదర్శి డి వెంక టయ్య, కమిటీ సభ్యులుగా డి వీరేశం, ఏం ఆశప్ప, బి నర్సిములు, ఏం అశోక్, కే శంకర్, జె రాములు, తదితరులు కార్మికులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ అంటే ప్రజలకు భద్రత భరోసా

- 26 నుండి నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం
- రాష్ట్రవ్యాప్తంగా సుమారు 22 వేల కోట్లు రుణమాఫీ చేశాం
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు, జనవరి 21(జనంసాక్షి) :**కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలో మరియు గాజీపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజాపాలనలో భాగంగా గ్రామ ప్రజలతో కలిసి గ్రామ సభలో" ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సంధర్బంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 26వ తేది నుండి నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చిట్టామని తెలిపారు.ఆర్థిక ఇబ్బంది ఉన్న ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. .రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 22 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని వెల్లడించారు.రాక్షస పాలన అంతం చేసి ప్రజాపాలన తీసుకొచ్చామన్నారు.రేషన్ కార్డులు పార్టీలకు అతీతంగా ఎంపిక చేశాం.వ్యవసాయం చేసే ప్రతి రైతుకు రైతు భరోసా 12వేలు అందిస్తామన్నారు.సంక్షేమ పథకాలు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, పేదలందరికీ సంక్షేమ పథకాలు ఇచ్చే బాధ్యత తనదేనని అన్నారు. గ్రామ సభలో ప్రజలు దరఖాస్తులు ఇవ్వండి. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా అధికారులు పరిశీలిస్తారు.ప్రతిపక్షాల మాటలు నమ్మకండి. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ చివరి లబ్ధిదారుని వరకు అందిస్తాం.నేటి నుండి 24వ తేది వరకు జరిగే గ్రామ సభలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత



**కేశంపేట, జనవరి 21 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన నిర్ధవెళ్ళి రాములమ్మ మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ మాజీ సర్పంచ్ పట్లూరి జగదీశ్వర్ మృతురాలి అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ గడ్డమీది ఆంజనేయులు , నాయకులు రంగు శంకర్, ప్రదీప్ రెడ్డి, జంగయ్య, సాయిలు, అంజయ్య గౌడ్, కృష్ణ, గణేష్, నాగార్జున, రాజు, వెంకటేష్, యాదయ్య, బాలరాజ్, నరేష్ పాల్గొన్నారు.

## అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందాలి

- ప్రక్రియ పారదర్శకంగా జరగాలి
- మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్



**శంషాబాద్, జనవరి 21 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా లబ్ధిదారుల కోసం శంషాబాద్ మండలం పెద్ద తూప్రా తండా గ్రామపంచాయతీలో మంగళవారం ఇరిగేషన్ ఏ ఈ అధికారి మౌనిక ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. అర్హులైన వారి పేర్లను గ్రామ సభలో వినిపించారు. వీరికి సంబంధించిన పూర్తి వివరాలను గ్రామసభలో అడిగి తెలుసుకున్నారు.ఎంపిపి మాట్లాడుతు అర్హులు అయిన ప్రతి పేద వారికి సంక్షేమ ఫలాలు అందాలన్నారు. అందులో భాగంగానే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా ఇలాంటి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న నేడు సంక్షేమ పాలాల కోసం లబ్ధిదారుల ఎంపిక చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. సంక్షేమ ఫలాలను ప్రభుత్వం అర్హులైన వ్యక్తులకు పారదర్శకంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి, పలువురు అధికారులు, మాజి సర్పంచ్ బిక్యా నాయక్, బీఆర్ఎస్ ప్రార్టీ గ్రామాధ్యక్షుడు రాంజా నాయక్, సీనియర్ నాయకులు వర్త్యా నాయక్,

# జనంసాక్షి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన న్యాయమూర్తి షీతల్

- ప్రజలు ప్రభుత్వాల మధ్య వారధిగా పత్రికలు
- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చేపట్టే కార్యక్రమంలో పై విస్తృత ప్రచారం చేయాలి



**వికారాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 21 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా జనంసాక్షి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను వికారాబాద్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ. న్యాయమూర్తి డి.బి. షీతల్ మంగళవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి జర్నలిస్టులకు కొన్ని సూచనలు చేశారు. వికారాబాద్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై మీడియా విస్తృత ప్రచారం చేయాలని న్యాయమూర్తి షీతల్ సూచించారు. జిల్లా న్యాయ అధికార సేవా సంస్థ అనేక కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. చట్టాలపై అవగాహన కల్పించడానికి జిల్లా న్యాయ అధికార సేవ సంస్థ అనేక కార్యక్రమాలను చేపడుతుంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్. బాల్య వివాహాలు. ర్యాగింగ్. కార్మిక చట్టాలపై విద్యాసంస్థల్లో ముఖ్యమైన ప్రాంతాల్లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అవగాహన సదస్సులను నిర్వహిస్తుంది. ఈ సంస్థ సెక్రటరీ న్యాయమూర్తి డిబి షీతల్ పాల్గొని చట్టాలపై ప్రజలకు బాల బాలికలకు కనువిప్పు కలిగే విధంగా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామచందర్. వెంకటేష్. వికారాబాద్ జిల్లా బ్యూరో నర్సింలు స్టాఫ్ రిపోర్టర్ భాస్కర్ మోమిన్ పేట రిపోర్టర్ ఇనాయత్ అలీ చౌడపూర్ రిపోర్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్‌కు ఘన నివాళులర్పించిన రవీంద్రాచారి



**హయత్నగర్, జనవరి 21 (జనంసాక్షి) :**భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) హయత్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి శ్రీదేవి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో లెనిన్ 101 వ వర్ధంతి సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవింద్ర చారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రా చారి మాట్లాడుతూ 1917 అక్టోబర్ లో రష్యా మహా విప్లవం లెనిన్ నాయకత్వంలో జరిగింది. ప్రపంచ మేధావి అయిన కారల్ మార్క్స్ క్యాపిటల్ గ్రంథం ద్వారా ప్రపంచంలోని మానవాళికి సమానమైనటువంటి హక్కులు కల్పించే విధంగా కార్మిక వర్గం, కూలీలు, కర్షకులు సమాజంలో అయితే వాళ్లు తమ యొక్క హక్కులను కాపాడుకొని తల ఎత్తుకొని జీవించే అత్యున్నతమైనటువంటి వ్యవస్థ అదే సోషలిజం, కమ్యూనిజం. ఆ కమ్యూనిస్టు మహా ప్రణాళికను కారల్ మార్క్స్, ఏంగెల్స్ ప్రపంచ దేశాలను పర్యటించి, అధ్యయనం చేసి క్యాపిటల్ గ్రంధాన్ని ప్రపంచ మానవాళికి అందించారు. దానిని అనుసరించి లెనిన్ రష్యాలో సోవియట్ యూనియన్ లో ఆ సిద్ధాంతాన్ని పురికి పుచ్చుకొని, ఎర్రజెండా చేత పట్టుకొని, జార్జ్ చక్రవర్తి కి వ్యతిరేకంగా ఆనాటి రష్యా సామ్రాజ్యవాది చక్రవర్తి హిట్లర్ కి వ్యతిరేకంగా, గొప్ప పోరాటాలు చేసి 1917లో ఎర్రజెండా కార్మిక వర్గం నాయకత్వంలో మొదటి ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం సోవియట్ యూనియన్ గా పరిగణించడం దాన్ని సోవియట్ విప్లవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, మర్రి శోభన్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశవర్ధన్ రెడ్డి, హయత్ నగర్ మండలం మహిళా సమైక్య కార్యదర్శి కర్ని సుజాత, శాఖ కార్యదర్శులు చెంది వెంకట్, శ్రీధర్ రెడ్డి, సుమతి, అలివేణి, యమునా, ముత్తయ్య, శివ జ్యోతి, రాములు, సురేందర్, రేణుక పాల్గొన్నారు.

# గ్రామ సభల సమావేశాలను పరిశీలించిన సిపి



**మల్కాజిగిరి,జనవరి21(జనంసాక్షి) :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మళ్లీ మొదలుపెట్టిన ప్రజా పాలన దరఖాస్తులలో భాగంగా దరఖాస్తు చేసుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అధికారులను ఆదేశించారు.మంగళవారం నుండి గ్రామ సభలు ప్రారంభం అయ్యాయని. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల జాబితాలో పేరు లేని లబ్ధిదారులు కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం ఇస్తోంది. ఈ సభలలోనే నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక, కొత్త దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జరగనుంది. ఈ సందర్భంగా మహేశ్వరం జోన్ పరిధిలోని రావిరాల, జల్పల్లి లేమూరు గ్రామసభల సమావేశాలను రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. గ్రామ సభలలో పాల్గొనే ప్రజలకు, దరఖాస్తులు పెట్టుకునే లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, గ్రామ సభలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కమిషనర్‌తో పాటు డిసిపి సునీత రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాస వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి లెనిన్

- కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్



**కాప్రా, జనవరి 23 (జనంసాక్షి) :**సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయడంతో పాటు, ఒక దేశంలో సోషలిజం నిర్మించవచ్చునని రుజువు పరిచి, కష్టజీవులకు అధికారాన్ని ఇచ్చి అందరికీ సమాన అవకాశాలు కల్పించిన గొప్ప యోధులని కామ్రేడ్ లెనిన్ అని సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాసులు పేర్కొన్నారు. లెనిన్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈసీఐఎల్ కమల్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లెనిన్ ఆచరణాత్మక మార్గదర్శకంలో మనందరం పనిచేయాలని కోరారు. వినోద్ మాట్లాడుతూ జార్ చక్రవర్తికి వ్యతిరేకంగా పోరాటం చేసి విజయం సాధించారని అన్నారు. అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో మార్క్సిజంతోపాటు లెనినిజం కూడా రూపొందించబడి మార్క్సిజాన్ని పరిపుష్టం చేసిందని అన్నారు. భారతదేశంలో కూడా సంక్షోభాలు తలెత్తినపుడు మాక్సిజం లెనినిజం బాటలో ముందుకు సాగాలని చెప్పారు. అనంతరం సభ్యులు అందరూ లెనిన్ చిత్రపటానికి పూలను వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గొడుగు యాదగిరిరావు, ఎన్ శ్రీనివాస్, ఉన్ని కృష్ణన్, జయప్రకాష్, వెంకటరమణయ్య, శోభ, గౌస్య, జి శ్రీనివాసులు, మంగ, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- నంది వనపర్తి ప్రత్యేక అధికారి శ్రీనివాస్



**యాచారం, జనవరి 21 (జనంసాక్షి):** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకై గ్రామాల్లో అధికారులు మంగళవారం నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం నందివనపర్తి, గ్రామంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో పార్టీల నాయకులు ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను స్వీకరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులందరికీ సంక్షేమ పథకాల మేలు చేకూరుతుందని అధికారులు అన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే గ్రామసభల ఉద్దేశమని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడేళ్ల వెంకటరెడ్డి,ఎంపీడీవో నరేందర్ రెడ్డి, తహసిల్దార్ అయ్యప్ప, గ్రామ కార్యదర్శి రాజు, పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రజాపాలన సభలు



**మొయినాబాద్,జనవరి 21(జనంసాక్షి):** ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్న ధరఖాస్తులను పూర్తి స్థాయిలో వరిశీలించడం జరిగిందని మొయినాబాద్ మండల తహసీల్దార్ గౌతమ్కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎన్కెపల్లి, ముర్తుజాగూడ, అమ్డాపూర్ గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గత వారం రోజులుగా నిర్వహించిన రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటిని ప్రజలకు చదివి వినిపించారు. ఇంకా ఎవరైనా ధరఖాస్తులు చేసుకోని వారు ఉంటే ధరఖాస్తులు చేసుకోవచ్చునని వాటిని పరిశీలించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరిగిందని కాని వారు మళ్లి ధరఖాస్తు చేసుకుంటూ పరిశీలించడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ సీఐ ఎవన్కుమార్‌రెడ్డి, ఎన్కెపల్లి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, అమ్డాపూర్ పంచాయతీ కార్యదర్శి కవితరెడ్డి, అమ్డాపూర్ ప్రత్యేక అధికారి దేవిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరు సంక్షేమ పథకాలు పొందాలి

- నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి




**కీసర , జనవరి 21(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా జనవరి 26 నుండి ప్రారంభించే సంక్షేమ పథకాల లో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల గురించి మంగళవారం 1,2,3,4, 5 మరియు 6వ వార్డులో వార్డు సభలు ఏర్పాటు చేసారు. 5వ వార్డులో జరిగిన వార్డుసభలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని కోరారు. వార్డుల వారీగా అర్హుల జాబితా పై అభ్యంతరాలు గురించి వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబితాలో పేరు రాని వారు వార్డు సభ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 5వ వార్డు సభకు కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కమిషనర్ భాస్కర్ రెడ్డి,మేనేజర్ చంద్ర శేఖర్, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి,(జనంసాక్షి) :** డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. విష్ణుపురి కాలనీలో దాదాపు 20 లక్షల వ్యయంతో సీసీరోడ్ పనులను ప్రారంభించడం జరిగింది. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రదీప్, నాని, చారీ, మౌనిష్, రాజేష్, రవి, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# హలో మాదిగ -చలో హైదరాబాద్

- ఫిబ్రవరి 7న జరిగే వేయి గొంతులు-లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**కొడంగల్ ,జనవరి 21 (జనం సాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో మంగళవారం ఉదయం 10 గంటలకు రెడ్డి బసిరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొడంగల్, దౌల్తాబాద్, బొమ్మరాస్ పెట్, దుద్యాల మండలాల ముఖ్య కార్యకర్తల ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి సభ అధ్యక్షులుగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సోమశేఖర్, అంబేద్కర్ సంఘం తాలూకా అధ్యక్షులు యు. రమేష్ బాబు,మాజీ సర్పంచ్ రమేష్ బాబు, డీవీఎంసి మెంబర్ దస్తప్ప, మాజీ జెడ్పిటిసి పకిరప్ప అంబేద్కర్ వాది దాము, ఉపాధ్యాయులు మైలారం బసప్ప, డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేయి గొంతులు -లక్షల డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని కొడంగల్ నియోజకవర్గం వివిధ మండలల ప్రజలు ఊరువాడ ఏకమై సామూహికంగా డప్పులు, వాయిద్యాలతో వేయిలమందితో కొడంగల్ నియోజకవర్గం నుండి తరలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా కొడంగల్ నియోజకవర్గ స్థాయిలో వేయి గొంతులు-లక్ష డప్పుల సంసిద్ధత కార్యనిర్వహణ కమిటీని ఎన్నుకున్నారు.అదేవిధంగా మాదిగలు మాదిగ ఉప కులాలు ఐక్యమత్యంతో ఎబిసిడి వర్గీకరణ సాధించే దిశగా అందరు ప్రయాణించాలని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వివిధా మండలాల, గ్రామాల ముఖ్య కార్యకర్తలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసి, జడ్పిటిసిలు, పార్టీలకు అతీతంగా హైదరాబాదులో వేయి గొంతుకలు-లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మల్కప్ప, అంజి మాదిగలు, ఎమ్మార్పీఎస్ బొమ్మరేస్ పెట్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, తెలంగాణ ఉద్యమకారులు మైలారం శ్రీనివాస్, నీటూరు దస్తప్ప, ఎర్రన్ పల్లి వెంకటప్ప, రాము, బాబు, గుర్రాల అశోక్,కస్తూర్ పల్లి అశోక్,మాజీ ఉపసర్పంచ్ పర్సాపూర్ మొగలప్ప, చిన్నయ్య, లక్ష్మప్ప, శేరి సాయిలు, గోక పసలవాదు అశోక్, సునీల్, సాయికుమార్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లెల గోపీచంద్‌ను కలిసిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్



**తలకొండపల్లి జనవరి 21(జనంసాక్షి):** భారత బ్యాడ్మింటన్ దిగ్గజం,నేషనల్ కోచ్ పుల్లెల గోపీచంద్‌ను టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.లక్ష్మీ నివాస్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా గోపీచంద్,తో కలిసి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు మరియు యువతకు క్రీడా శిక్షణ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపే అవకాశం కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు. క్రీడల ద్వారా గ్రామీణ ప్రాంత యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు,వారి జీవితాలను మార్చడంలో క్రీడల పాత్రను ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో ఊదరి రఘు ముదిరాజ్, ఏ.సంపత్, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి చదువుకు ఉప్పల ట్రస్ట్ ఆర్థిక భరోసా

### రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**తలకొండపల్లి జనవరి21(జనంసాక్షి):** పేద విద్యార్థులు చదువుకు ముందుకు రావడం గొప్ప విషయమని,విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పిలుపునిచ్చారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి నిరుపేద కుటుంబానికి చెందిన శైలజ అనే అమ్మాయి బిఎన్ రెడ్డి కృష్ణవేణి కాలేజీలో ఎంపీసీ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుచున్నది, అమ్మాయి చదువు కొనసాగించడానికి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు లేనందున ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ యువ నాయకుడు మల్లేష్ ద్వారా తలకొండపల్లి జెడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. వెంటనే స్పందించి శైలజ చదువుకు పేదరికం అడ్డుకాకూడదని అమ్మాయి చదువు కొనసాగాలని సంకల్పంతో ఉప్పల చారి టేబుల్ ట్రస్టు ద్వారా రూ,25 వేల చెక్కును తన ఆఫీసులో తన స్నేహితుడు ఆంజనేయులు గౌడ్ ద్వారా శైలజకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్లేష్, సంపత్, భాస్కర్,కొర్ర కృష్ణ, బుచ్చిబాబు, పవన్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు



**మర్పల్లి జనవరి 21 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని తహసిల్దార్ మునిరుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు యాదవ్ లు అన్నారు. మంగళవారం మర్పల్లి సిరిపురం, కోట మర్పల్లి, ఘనాపూర్, వీర్లపల్లి, తదితర గ్రామాలలో జరిగిన గ్రామసభల్లో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ కార్డు కొరకు కొత్తగా దరఖాస్తు తీసుకొని అర్హత కలిగిన అందరికీ రేషన్ కార్డు మంజూరు చేస్తామని, ప్రతి ఎకరానికి 12వేల రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఇల్లు నిర్మించుకునే వారికి 5 లక్షలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజమల్లయ్య, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్. మహేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, శేఖర్ యాదవ్, కలిముద్దీన్, మర్పల్లి మండలం మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సింగూరు లక్ష్మి అశోక్ ముదిరాజ్, నాగేష్, మర్పల్లి పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కాంత్, అదేవిధంగా రెవెన్యూ శాఖ మరియు వ్యవసాయ శాఖ, ఉపాధి హామీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు సత్కారం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** జనవరి 20న కులి కుతుప్ షా స్టేడియంలో జరిగిన టోర్నమెంట్‌లో 70 కేజీల విభాగంలో కట్ట గని శంకర్, 97కేజీల విభాగంలో కట్ట సాయి శంకర్ ఇద్దరూ వీర్ అభిమన్యు వయంశాల కట్టా శంకరయ్య మనవడు, టోర్నమెంట్‌లో పతకాలు సాధించారు. వారిద్దరినీ గంగపుత్ర సంఘం సుబ్జిమండి అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్, వారి కార్య బృందం, మచ్చ సహకార సంఘం అధ్యక్షులు కట్ట లింగం, వారి కార్య బృందం సత్కరించి అభినందించారు.

## ప్రజా పాలనలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తాం

- కల్వకుర్తి అభివృద్ధి కోసం అత్యధిక నిధులు తీసుకొచ్చా
- మీరు అధికారంలో ఉన్నప్పుడు ఏమి అభివృద్ధి చేశారో చర్చకు సిద్ధం..
- తలకొండపల్లి వెల్జాల్ గ్రామసభలలో ప్రతిపక్షాలపై ఘాటు విమర్శలు
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**తలకొండపల్లి జనవరి 21 (జనంసాక్షి):** కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంతాన్ని గత పాలకులు అభివృద్ధి పేరుతో రైతులను,ప్రజలను మభ్యపెట్టి స్వలాభం కొరకే పని చేశారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రతిపక్ష నాయకుల పై ఘాటు విమర్శలు చేశారు.మంగళవారం మండలంలోని తలకొండపల్లి,చంద్ర ధన, వెల్జాల్, జూలపల్లి, గట్టు ఇప్పలపల్లి,వెంకట్రావు పేట, ఖానాపురం, చీపునుంతల, చుక్కాపూర్ గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. తలకొండపల్లి, వెల్జాల్, గ్రామసభలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..గతంలో ఓ పెద్దమనిషి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి ఎంపీగా గెలిచి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందిస్తానని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగాన్ని మోసం చేసి,తన ప్రాంతంలోని కాలేశ్వరం ప్రాజెక్టుకు కోట్ల రూపాయలు నిధులు కేటాయించుకొని మన ప్రాంతాన్ని బీడు భూములుగా,ఎడారిగా మార్చారని విమర్శించారు.10 సం"లు అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు ఒక్క మాట కూడా మాట్లాడకుండా మౌనంగా ఉండి,ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో నేను కూడా బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగానని ఆరోజు ఆ పెద్దమనిషి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కుర్చీ వేసుకొని ఇక్కడే ఉండి పూర్తి చేస్తానని చెప్పిన మాటలు నమ్మి మోసపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలన లో ఒక ఇల్లు కానీ,రేషన్ కార్డులు కానీ ఇచ్చిన దాఖలా లు లేవని,కానీ ధనవంతులకు మరింత లబ్ధి చేకూరే విధంగా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రైతు బంద్ పేరుతో పేదల సొమ్మును పెద్దలకు దోచి పెట్టారని,కానీ ప్రజా పాలనలో మాత్రం అలాంటి తప్పిదాలకు తావివ్వకుండా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను అందజేస్తామని అన్నారు. తలకొండపల్లి మండలంలో వ్యవసాయానికి యోగ్యం కానీ 940 ఎకరాలను అధికారులు సర్వే చేసి గుర్తించారని ఇలాంటి వాటికి రైతు భరోసాను నిరాకరిస్తున్నట్లు పేర్కొన్నారు. మిగతా 52,వేల ఎకరాలకు రైతు భరోసాను సంవత్సరానికి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సాయంగా ఈనెల 26 నుంచి రైతుల ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం ఈ గ్రామసభలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగార్జున,ఎంపీడీవో శ్రీకాంత్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి,ఏఎంసి చైర్మన్ యాటగీత,ఏఎంసి వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కేశవరెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,జిల్లా నాయకులు భగవాన్ రెడ్డి,రవీందర్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాటా నరసింహ,ఏపీవో కృష్ణ,మండల విద్యాధికారి చాంప్లా నాయక్,ఏఎంసి డైరెక్టర్ అంజయ్య గుప్తా,శ్యాంసుందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, అజీమ్, శ్రీనివాసమూర్తి, మాజీ ఉపసర్పంచ్ అజీజ్,అశోక్ బాబు, రమేష్ యాదవ్,మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు ముజీపూర్ రెహమాన్, మాజీ సర్పంచ్ లలిత జోతయ్యా, మోహన్ రెడ్డి,కాకి కృష్ణ,ఆవాంచ నరసింహారెడ్డి, తుమ్మ నరసింహ, మీసేవ మల్లేష్, పోతుగంటి గణేష్,పబ్బతి వెంకటయ్యా, ఆరిఫ్, ప్రదీప్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సైబరాబాద్ ఏడవ వార్షిక క్రీడల ప్రారంభం






**శేరిలింగంపల్లి, జనవరి 20 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 7వ వార్షిక క్రీడా మహోత్సవాలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైబరాబాద్ పోలీస్ బాస్ అవినాష్ మహంతి హాజరై క్రీడల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక క్రీడా వేడుకల నిర్వహకులను, ఆయా క్రీడలలో భాగస్వామ్యం తీసుకుంటున్న ప్రతి ఆటగాడిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు దేహదారుఢ్యానికి మాత్రమే ఉపయుక్తం కాదని, పోలీసు ఉద్యోగపరంగా ప్రతి వ్యక్తి తన దైనందిన జీవితంలో తప్పకుండా శ్రమతో కూడిన కార్యక్రమాలను చేపట్టాల్సిన ఆవశ్యకతను ఎత్తిచూపారు. కాలినడక, రన్నింగ్, ఫుట్బాల్ క్రీడలో పాల్గొనడం, క్రికెట్, స్విమ్మింగ్, టెన్నిస్ తదితర క్రీడాంశాలలో ప్రతి ఒక్క వ్యక్తి నచ్చిన క్రీడలో పాల్గొని ఆటగాడిగా తనను తాను నిరూపించుకోవడం పక్కన పెడితే దేహదారుఢ్యం కోసం శారీరక శ్రమను స్వాగతించాలని పిలుపునిచ్చారు. యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా సీనియర్ పోలీస్ అధికారులు సైతం తప్పకుండా ఏదో ఒక క్రీడలో తమ ప్రాతినిధ్యాన్ని ప్రదర్శిస్తే అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని సిపి వివరించారు. ఈ ఏడాది పోలీసు సిబ్బంది, అధికారుల ఆరోగ్యం నిమిత్తం ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆరోగ్య వైద్య శిబిరాలను, ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటుచేసి పోలీసు అధికారుల ఆరోగ్య భద్రత విషయంలో ప్రత్యేక కార్యాచరణను అవలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పోలీసు విధిగా ఆరోగ్య వైద్య పరీక్షలను నిర్వహించుకొని ఎప్పటికప్పుడు తమ ఆరోగ్య ప్రమాణాలను సరిచూసుకోవాలని, తద్వారా వ్యక్తిగత జీవితంలో సమస్యలు లేకుండా సాఫీగా సాగిపోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సైబరాబాద్ పరిధిలోని లా అండ్ ఆర్డర్ విభాగానికి సంబంధించిన ఐదు జోన్ల నుండి వివిధ క్రీడాకారులు పాల్గొంటున్నారని, ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఏడవ వార్షికోత్సవ క్రీడా వేడుకలను నిర్వహించడం జరుగుతుందని సిపి తెలియజేశారు. దాదాపు 9503 మంది పోలీసు అధికారులు, సిబ్బంది వివిధ క్రీడాంశాలలో పాల్గొనడం జరుగుతుందని, ఇందులో 150 మంది మహిళా క్రీడాకారులు పాల్గొనడం శుభపరిణామం అన్నారు. ప్రధాన క్రీడల్లో భాగంగా 8 వందల మీటర్ల రన్నింగ్, 100 మీటర్ల రన్నింగ్, కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, ఫుట్బాల్, బాస్కెట్బాల్, లాంగ్ జంప్, షాట్ పుట్, క్యారమ్స్, చెస్ తదితర అంశాలలో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని క్రీడాకారులు అందర్నీ 9 బృందాలుగా విభజించి క్రీడా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులను ప్రధానంగా మాదాపూర్ జోన్, శంషాబాద్ జోన్, బాలానగర్ జోన్, రాజేంద్రనగర్ జోన్, మేడ్చల్ జోన్, ట్రాఫిక్ విభాగం, క్రైమ్ విభాగం, కార్ హెడ్ క్వార్టర్స్ విభాగం మరియు మినిస్టీరియల్ స్టాప్ టీములుగా విభజించడం జరిగిందని సిపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ విభాగం జాయింట్ సీపీ డి. జోయల్ డేవిస్, ఆయా జోన్ల డిసిపి లు డాక్టర్ వినీత్, కోటిరెడ్డి, సురేష్ కుమార్, నరసింహ, సృజన కరణం, ప్రసాద్, శ్రీ బాల, సాయి శ్రీ, ఎల్ సి నాయక్, శ్రీనివాస్, శోభన్ కుమార్, సంజీవ్, సాయి మనోహర్, గణేష్ కుమార్, ఏడిసిపిలు, ఏసిపి అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సభలు

## ఎంపీడీవో డానియల్




**కోట్ పల్లి,జనవరి 21( జనం సాక్షి):** గ్రామాలలోని ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపీడీవో డానియల్ అన్నారు. మండలంలో 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో భాగంగా అన్నా సాగర్, ఇందోల్, బీరోల్, రాంపూర్ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించామన్నారు. నిర్వహించిన నాలుగు గ్రామసభలలో రైతు భరోసా 12, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 24, రేషన్ కార్డులు 115, ఇందిరమ్మ ఇండ్ల కు 51, మొత్తం నాలుగు గ్రామాల నుండి 202 ఫిర్యాదులు అందుకున్నామన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆన్లైన్ చేసి ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఏ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# దుద్యాల మండలంలో కొనసాగిన గ్రామసభలు

## ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు



**బొంరాస్ పేట, జనవరి 21 (జనం సాక్షి):** దుద్యాల మండల పరిధిలోని 5 గ్రామ పంచాయతీ ల్లో మంగళవారం మొదటి రోజు ప్రజా పాలన గ్రామసభలు కొనసాగాయని తహశీల్దార్ కిషన్ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని ఈర్లపల్లి,లగచర్ల,అల్లికన్పల్లి, సాగారం తండా, ఎక్క చెరువు తండాల్లో అర్హులైన లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించడం జరిగిందన్నారు. అనంతరం రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు.

## మొదటిరోజు ప్రశాంతంగా గ్రామ సభలు



**బొంరాస్ పేట, జనవరి 21( జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ కోసం నిర్వహించిన గ్రామసభలు మంగళవారం మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి, మూడుమామిళ్ల తాండా, టేకులగడ్డ తండా, బుర్రితండా, కుబ్యానాయక్ తండ, మదనపల్లి తండా, చౌదర్పల్లి, సాలిండాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రశాంతంగా కొనసాగాయి. గ్రామ సభలో అర్హులైన లబ్ధిదారుల వివరాలను అధికారులు చదివి వినిపించారు. ఈనెల 24 వరకు గ్రామసభలు కొనసాగనున్నాయి. ఈనెల 26న అర్హులైన లబ్ధిదారులకు పత్రాలు అందజేయనున్నారు.

# జనం సాక్షి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**బషీరాబాద్, జనవరి 21 (జనంసాక్షి)** మండల కేంద్రంలో తహశీల్దార్ వై.వెంకటేష్,ఎంపిడిఓ విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా వారి చేతుల మీదుగా నూతన జనం సాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులకు జనం సాక్షి విలేఖరి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు, అధికారులకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను వార్తలు రాసి అధికారుల దృష్టికి తీసుకువచ్చే పత్రికలు,కనిపించని నలుగో సింహం లాంటివాళ్ళు,ప్రతిరోజు జరిగే విషయాలను ప్రజలకు చేరవేసే విధానంలో పత్రికలు ముందంజలో ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం పద్మారావు, రెవెన్యూ సిబ్బంది అరుణ్, నర్సమ్మ,తదితరులు హాజరయ్యారు.



# వైభవంగా ముగిసిన మల్లికార్జున స్వామి బోనాల జాతర

**రాజేంద్రనగర్,జనవరి21(జనంసాక్షి) :** నార్సింగిలో మల్లికార్జున స్వామి సహిత కేతకి భ్రమరాంబ దేవాలయంలో బోనాల జాతర ఉత్సవాలు మంగళవారం ఎల్లమ్మ కళ్యాణం బోనాలతో వైభవంగా ముగిసాయి. ఆలయ కార్యనిర్వాహక ధర్మకర్త, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ దంపతులు ఆధ్వర్యంలో శనివారం గంగ తెప్ప తో మొదలై, ఆదివారం గణపతి హవనం, మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, సౌడమ్మ బోనాలు అగ్నిగుండాలు ఒగ్గు కథ తో జరుగగా సోమవారం నాగవల్లి, మంగళవారం ఎల్లమ్మ కళ్యాణం, బోనాలతో వైభవంగా ముగిసాయి. చివరి రోజు జాతరలో డప్పు వాయిద్యాల మధ్య పోతరాజు లు ఒగ్గు కథలతో చిందులు వేస్తూ మల్లికార్జున స్వామి ఎల్లమ్మ కథలను కన్నులకు కట్టినట్టు ఆటపాటలతో భక్తులకు వివరించారు. ప్రతి సంవత్సరం లాగానే ముగింపు రోజు ఎల్లమ్మ కళ్యాణం ను అశోక్ యాదవ్ దంపతులు పాల్గొని జరిపించారు. అనంతరం అమ్మవారికి ప్రీతిపాత్రమైన బోనంను వెండి బిందెలో సమర్పించారు. ఈ దైవ కార్యక్రమంలో చుట్టు పక్కల గ్రామంలో నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించి తమ తమ మొక్కలు తీర్చుకున్నారు. తదనంతరం దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్, టిపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, నార్సింగి మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ సభ్యులు ఓం రెడ్డి, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్ గౌడ్, కౌన్సిలర్లు దుర్గేష్, కిరణ్, రాము, కాంగ్రెస్ నాయకులు జల్లి వెంకటేష్, వినోద్ కుమార్, కైరం కొండ రాము తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ స్ఫూర్తినే అందరు ఆదర్శంగా తీసుకోవాలి

## ఎస్వీకే ట్రస్ట్ సభ్యులు సాంబశివరావు



**శేరిలింగంపల్లి, జనవరి 21 (జనంసాక్షి) :** ప్రపంచ అభ్యుదయ వాది, మానవతావాది అయిన లెనిన్ మహాశయుని ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సుందరయ్య విజ్ఞాన కేంద్రం గచ్చిబౌలి శాఖ ట్రస్ట్ సభ్యులు ఆర్. సాంబశివరావు పేర్కొన్నారు. ఈ మేరకు కామ్రేడ్ లెనిన్ 101వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కార్యక్రమాన్ని సుందరయ్య విజ్ఞాన కేంద్రం గచ్చిబౌలిలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా అనిల్ (లైబ్రరీ ఇంచార్జ్ ) వ్యవహరించగా ముఖ్య అతిథిగా ఆర్. సాంబశివరావు(ట్రస్ట్ సభ్యులు ) పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ 1870ఏప్రిల్ 22న జన్మిచారన్నారు. ఆయన పూర్తి పేరు వ్లాదిర్మిర్ ఇల్లిచ్ లెనిన్ అని అన్నారు. రష్యాన్ విప్లవకారుడు, రాజకీయ సిద్ధాంత కర్త అయిన లెనిన్ బోలషివిక్ పార్టీ నాయకలని, రష్యా విప్లవం మరియు సోవియేట్ యూనియన్ స్థాపనలో ఆయన చాలా కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. విద్యాభ్యాసం రష్యాలోనే కొనసాగించి కజాన్ విశ్వ విద్యాలయంలో న్యాయ శాస్త్ర విద్యను అభ్యసిస్తుండగా నాటి పరిస్థితులను బట్టి విద్యార్థిగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నందుకు లెనిన్ న్యాయ కళాశాల నుండి బహిష్కరించబడ్డాడని సాంబశివరావు పేర్కొన్నారు. విప్లవ కార్యకలాపాల వల్ల 1897లో సైబేరియా ఖైదీగా మారడం జరిగిందని, తదనంతర పరిణామ క్రమంలో తర్వాత యూరప్ లో నివసిస్తూ రాజకీయ సిద్ధాంతాలను రూపొందించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. బోలషివిక్ పార్టీ నాయకత్వంలో 1903 లో రష్యన్ సోషలిస్టు డెమోక్రటిక్ లేబర్ పార్టీని విభజించి బోలషివిక్ పార్టీని స్థాపించారని, 1917 లో జరిగిన మొదటి ప్రపంచ యుద్ధంద్వారా రష్యాలో తిరిగి ప్రవేశంచడంతోపాటు ఫిబ్రవరిలో విప్లవం తర్వాత జర్మనీ సహాయంతో రష్యాకు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. లెనిన్ నాయకత్వంలో బోలషివిక్ పార్టీ అక్టోబర్ లో విప్లవం పోరాటంద్వారా అధికారాన్ని స్వాదీనం చేసుకున్నట్లు చరిత్రలో అనేక సాక్షాలు ఉన్నాయని సాంబశివరావు గుర్తు చేశారు. 1924జనవరి 21న లెనిన్ అనారోగ్య కారణాలతో మాస్కో సమీపంలోని గొర్కి లో మరణించడం జరిగిందని, చివరి క్షణంవరకు ఆయన విప్లవంకోసం కారల్ మార్క్ సిధాంతాన్ని అమలు చేయడంలో విజయవంతం అయ్యారన్నారు. అలాంటి మానవతా మూర్తి, విప్లవ యోధుని ఆశయాలను నేటి యువత పనికి పుచ్చుకొని ముందుకు సాగడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా సోషలిస్టు వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన ఎత్తి చూపారు. ఈ కార్యక్రమంలో ఎస్వికే భాద్యులు విజయ్ కుమార్, రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్

**శామీర్ పేట్ (జనంసాక్షి) :**
పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్ అన్నారు. మంగళ వారం రోజు మూడుచింతలపల్లి మండలం ప్రజా పాలన గ్రామసభలో అద్రాస్ పల్లి, లక్ష్మాపూర్, జగ్గన్ గూడ,సంపన్ బోల్, శామిర్ పెట్ మండలం ఆలియాబాద్ గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ లలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బోమ్మలపల్లి నర్సింహులు యాదవ్ విచ్చేసి మాట్లడుతూ.. నిరుపేదల కుటుంబాలకు మాత్రమే ఇల్లు కట్టించడం అర్హులు అయినటువంటి వారికే ఇల్లు ఇవ్వడం జరుగు తుందన్నారు. నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ అత్మీయ భరోసా భూమి లేని వ్యవసాయ కూలీలకు ప్రతి ఏట 12000 రూపాయలు ఆర్దిక సహాయం అందిస్తామని పార్టీలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు పథకాలు అందిస్తామని ఛైర్మన్ బోమ్మలపల్లి నర్సింహులు యాదవ్ అన్నారు. ఈ



కార్యక్రమంలో ఉమ్మడి శామిర్పేట్ మూడుచింతలపల్లి మండల నాయకులు గాదె వెంకటెష్ , కమట్టం క్రీష్ణ రెడ్డి , బండి జగ్గనాథం, దోసకాయల వెంకటెష్, మర్యాల విరెషం, గుర్రం బస్వరెడ్డి, గుర్క కూమార్, నాగేష్ ,శ్రీనివాస్ ,రవిందర్ రెడ్డి ,జఫర్,కటికెల గోపి ,కిసరి భానుచందర్, కటికెల వైద్యనాద్,నాగరాజు, సత్య నారయణ,సింగం క్రీష్ణ,సంతోష్,శ్రీకాంత్,బాల్రాజ్ గ్రామాల గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

మొయినాబాద్,జనవరి 21(జనం సాక్షి): ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని పేర్కొంటూ సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని సజ్జనపల్లి గ్రామంలో సిపిఐ మండల కార్యవర్గ సమావేశం మండల కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు తక్షణం అమలు చేయాలన్నారు. అదే విధంగా తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28న చేవెళ్ల నియోజకవర్గ సిపిఐ సమావేశంలో విజయవంతం చేయాలని సూచించారు. ఆరు గ్యారెంటీల పథకాలను ప్రభుత్వం అమలు పరిచే విధంగా పోరాడాలని పేర్కొన్నారు. చేవెళ్లలో జరిగి సిపిఐ చేవెళ్ల నియోజకవర్గ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చేవెళ్ల ఇన్చార్జ్ రామస్వామి అధ్యక్షతన నిర్వహించబడు తుందని ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి, శాసన సభ పక్ష నాయకుడు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనెని సాంబశివరావు, జిల్లా




కార్యదర్శి జంగయ్య, వివిధ జిల్లాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గంలో జరిగే ఈ సమావేశంలో అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, సిపిఐ కార్యదర్శి కె.శ్రీనివాస్, మాజీ కార్యదర్శి మోహన్రెడ్డి, నాయకులు రవీందర్ గౌడ్, సత్యనారాయణగౌడ్, మల్లేష్, వెంకటయ్య, రత్నం, జలీల్, జహంగీర్, సురేందర్రెడ్డి, చంద్రకళ, మాణమ్మ, శ్యామసుందర్, లక్ష్మణ్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చెయ్యండి

**హయత్ నగర్, జనవరి 21 (జనం సాక్షి)**
హయత్ నగర్ డివిజన్లోని వివిధ కాలనీలో నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్, మంచి నీటి పైప్ లైన్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అశోక్ రెడ్డి ని వారి కార్యాలయంలో కలసి వినతి పత్రం ఇచ్చారు.

# మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయుత

## బివిజి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్

**తాండూరు జనవరి 21 (జనం సాక్షి)**
మృతుని కుటుంబ సభ్యులకు బివిజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ హార్దికచేయుతను అందజేశారు. మంగళవారం తాండూర్ మండలం కాన్జాపూర్ గ్రామానికి చెందిన పెరుమల వెంకట్ రెడ్డి అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించారు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆస్పత్రుల తనిఖీలు పని తీరుపై సమీక్ష

## జిల్లాలో కేంద్ర కుటుంబ సంక్షేమ శాఖ సీనియర్ రీజినల్ డైరెక్టర్ పర్యటన

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ



**వికారాబాద్ జిల్లా బ్యూరో జనవరి 21 (జనం సాక్షి):** జిల్లాలో మూడు రోజులపాటు ఈనెల 23 వరకు భారత ప్రభుత్వ కుటుంబ సంక్షేమ శాఖ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విభాగం సీనియర్ ప్రాంతీయ సంచాలకులు (సీనియర్ రీజినల్ డైరెక్టర్) డాక్టర్ అనురాధ మెడోస్ పర్యటిస్తారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ ఒక ప్రకటనలో తెలియజేశారు . జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలును పర్యవేక్షించడానికి మూడు రోజుల పాటు జిల్లాలో పర్యటించను న్నారు. అందులో భాగంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ప్రోగ్రాం అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. జిల్లాలో అమలు అవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన జాతీయ కీటక జనత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం, మాతా శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ, జాతీయ కుష్టు నివారణ కార్యక్రమం అమలు, అందుకు సంబంధించిన నిధుల విడుదల ఖర్చులు వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు వాటి ఫలితాలు గురించి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణతో పాటు డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ జీవరాజ్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవిత్ర, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు. అనంతరం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిని సందర్శించి అక్కడ అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించడం జరిగింది. ఇంకా రెండు రోజులపాటు జిల్లాలో పర్యటించి ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా ఆసుపత్రి, ప్రాంతీయ ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సబ్ సెంటర్లలో కొన్నింటిని తనిఖీ చేయవచ్చు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# గుర్తు తెలియని మగ వ్యక్తి శవం

**అబ్దుల్లాపూర్మెట్, (జనం సాక్షి):** అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లభ్యమైంది. తారామతి పేట గ్రామ రెవెన్యూ, సద్దు పల్లి గ్రామ శివారు, సర్వే నెంబర్ 170 వద్ద బ్రిక్స్ కంపెనీ వెనుక ఉన్న గుంతలో శవం ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించిన తర్వాత, ఆ వ్యక్తి వయస్సు సుమారు 45 నుండి 50 సంవత్సరాల మధ్య ఉంటుందని నిర్ధారించారు. అతను నేవీ బ్లూ ఫుల్ హ్యాండ్స్ టీ-షర్ట్ మరియు డ్రాయర్ ధరించి ఉన్నాడు. శవం పూర్తిగా కుళ్లిపోవడంతో, దుర్వాసన వస్తూ, గుర్తు పట్టడం కష్టంగా ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు పోలీసులను సంప్రదించవలసిందిగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు ఉచిత వైద్య శిబిరం

**కేశంపేట, జనవరి 21 (జనం సాక్షి ) :** మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నేడు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు గ్రామ బీఆర్ఎస్ యువ నాయకుడు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ తెలిపారు. వైద్య శిబిరం లో బిపి , షుగర్ పరీక్షలు చేయడంతో పాటు జ్వరం, శరీర నొప్పులకు మందులను ఉచితంగా అంద చేయడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రేమ్ కుమార్ కోరారు.

# ప్రజా పాలన గ్రామ సభలు

బషీరాబాద్,జనవరి 21 (జనం సాక్షి) బషీరాబాద్ మండల పరిధిలో దామర్ చేడ్,ఇస్మాయిల్ పూర్,కంసాన్ పల్లి (బి),కాశీం పూర్,కోత్లా పూర్,కుప్పాన్ కోట్,మైల్వార్, హాంక్య నాయక్ తండా,నవాంధ్గి,వాల్య నాయక్ తండా గ్రామలలో ప్రజా పాలన గ్రామ సభలు తహాశీల్దార్ వై.వెంకటేష్, ఎంపీడీవో విజయ్ కుమార్,సూపరిడెంట్ విజయ కుమారి,మండల వ్యవసాయ అధికారి ఎన్.అనిత,ఇంచార్జ్ ఎంపీఓ జయకర్ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సమస్యల పట్ల అధికారులు స్పందిస్తూ రుణమాఫీ,రైతు భరోసా,రేషన్ కార్డు తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. లబ్ధిదారులకు జనవరి 26వ తేదీ వరకు సాగు భూమికి రైతు భరోసా,అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ అభివృద్ధికై ఈటెల రాజేందర్ కు వినతిపత్రం

**హయత్ నగర్, జనవరి 21 (జనం సాక్షి)**
హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండడం వలన కాల క్రమంగా నూతన కాలనీలు ఏర్పడడంతో మౌలిక పరిస్థితుల కొరత ఉందని, స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి వివిధ కాలనీ వాసులతో కలసి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్కు వారి నివాసంలో కలిసి డివిజన్ అభివృద్ధికీ నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు.



# వార్డు సభను పరిశీలించిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

**కీసర , జనవరి 21(జనం సాక్షి):**
ప్రజా పాలన వార్డు సభలను నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ఆర్.యల్.నగర్లో నిర్వహించిన వార్డు సభను మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికా గుప్తా పరిశీ లించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.



# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థుల అవగాహన




**రాజేంద్రనగర్, (జనం సాక్షి) :** ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలిగి ప్రయాణించాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం మహావీర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్లు మాట్లాడడం, సిగ్నల్స్ను జంప్ చేయడం, మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాల తో పాటు పై లోకాలకు వెళ్లిపోతారని వాహనాలు నడిపేటప్పుడు తమ కుటుంబ సభ్యులను గుర్తు పెట్టుకొని నడపాలని చేత్తో బ్యానర్లు పట్టుకొని విద్యార్థులు వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గణేష్, ఎస్సై రాజేందర్, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# తహసీల్దార్ సాక్షిగా.. శిఖం భూమికి రెక్కలు

షాద్ నగర్ (జనంసాక్షి) : అధికారుల పుణ్యమా అని ఆ మండలంలో చెరువుకు సంబంధించిన భూములను అప్పనంగా కాజేస్తున్నారు... శిఖం భూములను రిజిస్ట్రేషన్ చేయడమే కాకుండా ఏకంగా నాలా కన్వర్షన్ లు చేయడం విడ్డూరకరమైన విషయం ఓ వైపు ఇరిగేషన్ అధికారులు ఇది ముమ్మాటికి శిఖం భూమి అని తేల్చి చెపుతున్నా తమకేమి పట్టనట్లు రెవెన్యూ యంత్రాంగం తాపీగా నాన్ అగ్రికల్చర్ గా ఆ శిఖం భూమిని మార్చేసింది. ఈ భూములకు సంబందించి పాత రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ శిఖం అని చూపుతున్న కొందరు వ్యక్తులు ఇది తమకు చెందిన భూములని కోర్టుకెక్కారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ శిఖం అని చెపుతున్న రెవెన్యూ యంత్రాంగం నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ గా కన్వర్షన్ ఎలా చేసిందో తేలాల్సి ఉంది ఇదిలా ఉంటే ప్రభుత్వ శిఖమైనా పట్టాదారునికి చెందిన శిఖం భూమి అయినా భూమి స్వభావంలో మార్పు (నాన్ అగ్రికల్చర్ ల్యాండ్) గా మార్చే నిబంధన రెవెన్యూలో లేదు... మరి ఇక్కడ మాత్రం జరిగిన తతంగం వెనుక కథా కమామిషు ఇది రంగారెడ్డి జిల్లా జిల్లేడ్ చౌదర్ గూడ మండల తాహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఎర్రంచెరువు శిఖం భూమి అంటూ రెవెన్యూ అధికారి సర్వే నెంబర్ 145లో 10 ఎకరాల 30 గుంటల భూమి ఇది పక్కా ప్రభుత్వ భూమి అని చెబుతున్నారు కానీ ఇదే భూమిని మరో వ్యక్తికి నాలా కన్వర్షన్ చేశారు అవును అది పొరపాటున జరిగి ఉండవొచ్చు అంటూ సమాధానం చెబుతున్నారు అధికారులు నాలా కన్వెర్షన్ చేసుకున్న వ్యక్తి 15/2/2024 నాడు అప్లై చేసుకుంటే 17/ 2/2024 నాడు నాలా కన్వర్షన్ జరిగింది. దీనిపై ఉన్నత స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# నిర్మాణంలో ఉన్న స్లాబ్ కూలి కార్మికుడు మృతి

**నష్టపరిహారం ఇవ్వాలని సీపీఎం డిమాండ్**





బోడుప్పల్-జనంసాక్షి : స్లాబ్ కూలడంతో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో మంగళవారం నాడు చోటు చేసుకుంది. తోటి కార్మికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని బండి గార్డెన్ 20వ డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న షెటర్స్ (వాణిజ్య సముదాయం)లో సెంట్రింగ్ తీస్తుండగా పై కప్పు కుప్ప కులీ అక్కడ పనిలో ఉన్న కార్మికులపై పడడంతో ఒక కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో కార్మికుడికి తీవ్ర గాయాలు కావడంతో అతన్ని స్థానిక ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. కాగ మృతుడు వరంగల్ జిల్లాకు చెందిన రాజు (47)గా నిర్ధారించారు.మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. రామంతపూర్ లో నివాసం ఉంటూ తోటి సెంట్రింగ్ కార్మికులతో పీర్జాదిగూడలో పనికి వచ్చినట్లు తోటి కార్మికులు తెలిపారు.

**నష్ట పరిహారం ఇవ్వాలి.. సీపీఎం కార్యదర్శి ఎన్.సృజన.**

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని బండి గార్డెన్ సమీపంలో నిర్మిస్తున్న వాణిజ్య సముదాయాలలో ఏలాంటి జాగ్రత్తలు తీసుకోక పోవాడం కారణంగానే ఈ ఘటన జరిగింది.దీనికి సదరు నిర్మాణదారులే పూర్తి భాద్యత వహించాలి. చనిపోయిన కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి,గాయపడిన కార్మికునికి మెరుగైన చికిత్స అందించి అతన్ని అనుకోవాలి. అదే విధంగా ఏలాంటి అనుమతులు లేని నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**కమీషనర్ సందర్శన...**

నిర్మాణంలో ఉన్న స్లాబ్ కూలి కార్మికుడు మృతి చెందిన సంఘటన తెలియగానే స్థానిక కార్పొరేషన్ కమీషనర్ త్రిలేశ్వర్ రావు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. దీనిపై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు అందరం కృషి చేద్దాం

**వికారాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి,సమిష్టిగా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా వికారాబాద్ పోలీసుల ఆధ్వర్యం లో కొండా బాల కృష్ణ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో ఎస్పీ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో వికారాబాద్ జిల్లాలో ట్రాఫిక్ సమస్యను,పార్కింగ్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో పోలీసు వారు చేపట్టే కార్యక్రమాలకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని కోరారు. అనంతరం జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాల సంబంధించిన ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిటిఓ. వెంకట్ రెడ్డి, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఎంవిఐ జోసెఫ్ , వికారాబాద్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఆర్థిక ఫలితాలను ప్రకటించిన ఎన్‌హెచ్‌సీ ఫుడ్స్

ఖైరతాబాద్, జనవరి 21 (జనం సాక్షి) : వ్యవసాయ ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాల ప్రముఖ ఎగుమతిదారు ఎన్. హెచ్.సీ ఫుడ్స్ లిమిటెడ్ గత డిసెంబర్ 31తో ముగిసిన మూడో త్రైమాసికం తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ సందర్భంగా హోల్ టైమ్ డైరెక్టర్ సత్యం జోషి మాట్లాడుతూ ముగిసిన త్రైమాసికంలో కంపెనీ పీఏటీ 384 శాతం పెరిగి రూ.208.33 లక్షలకు చేరుకుందని తెలిపారు. తొమ్మిది నెలల కాలంలో ఎన్. హెచ్.సీ ఫుడ్స్ పనితీరు సవాలుతో కూడిన వాతావరణంలో పనిచేస్తున్నప్పటికీ బలమైన టాప్-లైన్, బాటమ్-లైన్ వృద్ధిని సాధించడంలో దాని అసాధారణ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందన్నా రు. ఉత్పత్తి, మార్కెట్ విస్తరణపై కంపెనీ దృష్టి సారించడం, తయారీ, టెక్నాలజీ, ఆర్అండ్‌డీలో వ్యూహాత్మక పెట్టుబడులతో ఉజ్వల, సుస్థిర భవిష్యత్తుకు బలమైన పునాదిని సృష్టించనుందన్నారు.

## ఈ నెల 26 నుంచి కొత్త పథకాలు అమలు



దౌల్తాబాద్ జనవరి 21,(జనంసాక్షి) దౌల్తాబాద్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు. పథకాలకు సంబంధించి 21/01/2025 నుంచి 24/01/2025 వరకు అధికారులు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల నుంచి అప్లికేషన్లు స్వీకరిస్తున్నారు. కావున ప్రజలందరూ పథకాలకు అర్హులైన వారు హైదరాబాద్ లో కానీ వివిధ పట్టణాలలో ఉన్నవారు సొంత గ్రామాలకు వచ్చి వారివారి వార్డుల్లో మరియు గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల్లో తమ అప్లికేషన్లు అందజేయగలరాని అన్నారు.

### అర్హులైన లబ్ధిదారులు సంక్షేమ

# పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్**

చౌడాపూర్, మండలం జనవరి 21( జనం సాక్షి):

చౌడాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు జనవరి 26 నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అయిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డుల జాబితా కొరకు 21వ తేదీ నుండి గ్రామాలలో జరుగుతున్న గ్రామసభలలో అధికారులు అర్హులైన లబ్ధిదారులును గుర్తించి ప్రకటన చేస్తున్న సందర్భంగా వారితో పాటు అనర్హులుగా గుర్తించిన వారు కూడా వారి యొక్క అప్లికేషన్ ను మరల తహసిల్దార్ కార్యాలయంలో కానీ గ్రామపంచాయతీలలో, గ్రామ సభలలో అప్లికేషన్లను మరల అందించగలరని వివిధ గ్రామాల ప్రజలకు సూచించడం జరిగింది. ఇలాంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నన్ని రోజులు నిరంతర ప్రక్రియగా కొనసాగించడం జరుగుతుందని ఎవరు అపోహ పడకూడదని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్ అన్నారు.

## తరగతి గదిలో విద్యార్థి కేంద్రంగా బోధన జరగాలి

**ఎఫ్ఎల్ఎన్ ఫౌండర్ అండ్ స్టేట్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ ఐ.వి సుబ్బారావు**



బొంరాస్ పేట,జనవరి 21 (జనం సాక్షి): విద్యార్థి కేంద్రంగా బోధన జరగాలని ఎఫ్ఎల్ఎన్ ఫౌండర్ అండ్ స్టేట్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ ఐ.వి సుబ్బారావు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, గుణింతాలు వంటి అంశాలను విద్యార్థులకు నేర్పించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా దృశ్య,శ్రవణ మధ్యమాలను ఉపయోగిస్తూ ఆసక్తి కలిగించేలా బోధించాలని, ఇంగ్లీష్ పై విద్యార్థులు పట్టు సాధించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిలాల్, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ గౌడ్, ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్ నవీన్ కుమార్, జీవన్ కుమార్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు లబ్ది : కలెక్టర్ గౌతమ్

శామీర్‌పేట్ (జనంసాక్షి) రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మంగళవారం రోజు తూంకుంట మున్సిపల్ పరిధిలోని 2,9, 10, 13 వార్డులో అధికారులు ఏర్పాటు చేసిన వార్డుల సభలకు కలెక్టర్ గౌతమ్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు ,మున్సిపల్ కమిష నర్ వెంకట్ గోపాల్ ,శామీర్ పేట్ యంఆర్ఓ యాదగిరి రెడ్డి,మాజీ జెడ్పీటీసీ బాలేశ్ ,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, శ్రీసీతారామస్వామి దేవాలయం చైర్మన్ లక్ష్మినారాయణ లు పాల్గొన్నారు. వార్డుల కౌన్సిలర్లు నర్సింగ్ రావు, యాదమ్మ నర్సింగ్ రావు, రామాలయం ధర్మకర్తలు మురళి గౌడ్ గౌడ్ ,హరికృష్ణ ,జగదీశ్ గౌడ్, మున్సిపల్ మేనేజర్ శ్రావణ్ కుమార్ ,వార్డుల ఆఫీసర్లు నందన్ సాయి, పురుషోత్తం, జీవన్, రవి, వార్డుల ఇంద్రమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, జగన్, శేశాంత్, తదితరులు హాజరైనారు.

## సమ సమాజానికి కావలసిన మానవ వనరులుగా విద్యార్థులు ఎదగాలి

**తాండూరు జనవరి21( జనంసాక్షి)**



సమ సమాజానికి కావలసిన మానవ వనరులుగా విద్యార్థులు ఎదగాలని మోటివేషనల్ స్పీకర్ తూనీ హనుమంత్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ రామకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ని సాయిపూర్ తులసి గార్డెన్ లో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా పదవతరగతి విద్యార్థులకు మోటివేషన్ వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన 200 విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మోటివేషనల్ స్పీకర్ తూనీ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ కలిగించారు .తల్లిదండ్రులు గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలని ఉన్నత విలువలు కలిగి ఉండాలని సూచించారు. నేటి యువత స్వామి వివేకానందుని యొక్క ఉత్తేజ ఉద్దీపన పొంది దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే యువతరం మొలక వలె ఎదగాలని భారత పునర్ జీవనకర్త స్వామి వివేకానందుడు అన్నారు. భారతదేశంలో రామాయణము, మహాభారతంలో వ్యక్తిత్వ విలువలు కలిగిన మహా గ్రంథం అని పేర్కొన్నారు.దాన్లో ఉన్న వ్యక్తిత్వ విలువలను స్వీకరించాలన్నారు. విద్యార్థులు నిన్నటి కంటే ఈరోజు కంటే రేపు ఉన్నతంగా మంచిగా ఆలోచించాలన్నారు.గురువులు అబ్దుల్ కలాంని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అంబేద్కర్ భారతదేశంలో కుల రహిత సమాజం కోసం ఆయన రచించిన రాజ్యాంగాన్ని చదవాలన్నారు. విద్యార్థులు భయం విడి ఎన్ని కష్టాలు వచ్చినా సీతా ద్రౌపదిలాగా ఎదుర్కొనే ధీరత్వం కలిగి ఉండాలన్నారు .జీవితంలో ఆటుపోటులు వస్తు పోతుంటాయి .స్వామి వివేకానందుడు చెప్పినట్లు బలమే జీవనం బలహీనత హే మరణం ఎదుర్కొనే ధైర్యాన్ని పెంచుకోవాలని సూచించారు.పదవ తరగతిలో మంచి విజయం సాధించి సమ సమాజానికి కావలసిన మానవ వనరుగా ఎదగాలని ఆకాంకించారు. నిజమైన హీరోలు మీ అమ్మా నాన్నలు తర్వాత గురువులు గౌరవించే గౌరవం భారతదేశంలో అధికంగా ఉందన్నారు. అది అనుసరించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మొదటగా స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస శారద మాత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.సుమారుగా ఈ కార్యక్రమానికి 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథి హన్మంతు రెడ్డి, అధ్యక్షులు బాలకృష్ణ,ఆత్మీయ అతిథి కవ్వ రవికుమార్,గౌరవ అధ్యక్షులు బసవరాజు, ప్రోగ్రాం కన్వీనర్ కేవియం వెంకట్,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయగ్రహిత జనార్దన్, కమిటీ మెంబర్స్ మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరహరి, అరవింద్, ప్రభు శంకర్, సుబ్బారావు, గోపీచంద్, ఏకలవ్య, యూత్ ఫర్ సేవా వాలంటీర్స్, పట్టణంలోని కళాశాల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.